ఆర్‌బిఐ/2006-2007/310

డిబిఒడి.నెం.ఎల్ఇజి.బిసి.75/09.07.005/2006-07

ఏప్రిల్ 5, 2007

అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులకు

ఆర్యా,

**ఏక డిపాజిట్ ఖాతాలకు నామినేషన్ సదుపాయం**

జూన్ 9, 2005 నాటి మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి.నం.బిసి.95/09.07.005/2004-05 లోని పేరా నం.9 లో పై విషయానికి సంబంధించి డిపాజిట్ ఖాతాదారులకు నామినేషన్ సదుపాయం మరియు వారసత్వ క్లాజు వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతమైన ప్రచారం ద్వారా అవగాహన కలిగించడమేకాక మార్గదర్శకాలను కూడా తెలియజేయవలసిందిగా బ్యాంకులకు సూచించడమైంది. ఈ విషయానికి సంబంధించి మేము ఎన్నో శ్రేష్ఠమైన ప్రయత్నాలను చేపడుతున్నప్పటికీ బ్యాంకులు ఇప్పటికి కూడా నామినేషన్ లేకుండానే ఏక డిపాజిట్ ఖాతాలను ప్రారంభిస్తున్నాయి.

2. అలహాబాదు హై కోర్టు ముందుకు వచ్చిన ఒక కేసుకు సంబంధించి, "ఒకే వ్యక్తికి సంబంధించి ఎటువంటి సేవింగ్స్ ఖాతా లేక ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో, సదరు డిపాజిటర్ నామినీని పేర్కొననట్లయితే, బ్యాంకులు ఆ డిపాజిట్లను స్వీకరించరాదని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను జారీ చేసినట్లయితే సముచితంగా ఉండగలదనీ ఆ విధంగా చేయడం ద్వారా డిపాజిట్ నిల్వకు న్యాయబద్ధంగా వారసులైనప్పటికీ కూడా సదరు మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవడానికి దీర్ఘకాలంగా కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తున్న అమాయకులైన వితంతువులకు మరియు పిల్లలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంద"ని గౌరవ న్యాయస్థానం గమనించింది.

3. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని, డిపాజిట్ ఖాతాను ప్రారంభిస్తున్న వ్యక్తిపై సంబంధిత నామినేషన్ పేర్కొనవలసిందిగా ఒత్తిడి తేవలసిందిగా బ్యాంకులకు సూచన చేయడమైనది. ఎవరైనా వ్యక్తి నామినేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి నిరాకరించిన పక్షంలో బ్యాంకు ఆ వ్యక్తికి, నామినేషన్ సదుపాయం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలి. ఆ విధంగా తెలియచేసినప్పటికీ కూడా ఖాతాను ప్రారంభిస్తున్న వ్యక్తి నామినేషన్ పేర్కొనడానికి ఇష్టపడని పక్షంలో ఆ విషయాన్ని ఆ వ్యక్తి లిఖిత పూర్వకంగా ప్రత్యేక లేఖ ద్వారా బ్యాంకుకు

తెలియజేయవలసిందిగా కోరాలి. ఆవిధంగా లేఖను వ్రాసి ఇవ్వడానికి ఖాతాను ప్రారంభిస్తున్న వ్యక్తి నిరాకరించిన పక్షంలో ఖాతాను ప్రారంభించడానికి ఆ వ్యక్తి కలిగి ఉన్న మిగతా అర్హతలు తృప్తికరంగా ఉన్న పక్షంలో అతని ఖాతా ప్రారంభ దరఖాస్తులో ఆ విషయాన్ని రికార్డు చేసిన తరువాతనే ఖాతాను తెరవడానికి అవసరమైన చర్యలను చేపట్టాలి. ఎటువంటి పరిస్థితిలో కూడా ఖాతాను తెరవడానికి బ్యాంకులు తిరస్కరించకూడదు.

4. ఇంతేకాక ఫిబ్రవరి 28, 1997 నాడు మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి.నం.బిసి.15/09.08.004/96-97 ద్వారా ఈ సదుపాయాన్ని ఏకైక యాజమాన్య సంస్థలకు కూడా పొడగిస్తూ పైన తెల్పిన కార్యానువర్తన విధానాన్నే ఏకైక యజమాని పేరిట నడుపబడే సంస్థలకు సంబంధించిన డిపాజిట్ ఖాతాలకు కూడా వర్తింప చేయవలసి ఉంటుందని బ్యాంకులకు సూచించడమైంది.

మీ విశ్వాసపాత్రుడు

(ప్రశాంత్ శరణ్)

చీఫ్ జనరల్ మేనేజర్- ఇన్‌ఛార్జి